

లింగన్నపేటలో బీఆర్ఎస్ అభివృద్ధిపై ప్రజలకు వివరిస్తున్న కొండూరి రవీందర్‌రావు

# ప్రగతిని చూసి కేటీఆర్‌కు పట్టం కట్టండి

- బీఆర్ఎస్‌తోనే గ్రామాల సమగ్రాభివృద్ధి
- లింగన్నపేటలో 5,342 జనాభాకు గానూ 3,078 మందికి ప్రభుత్వ లబ్ధి
- నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు

గంభీరావుపేట, నవంబర్ 14: సీఎం కేసీఆర్ సారథ్యంలో బీఆర్ఎస్ హయాంలో గ్రామాలు సమగ్రాభివృద్ధి చెందడంతో పాటు అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు అన్నారు. మండలంలోని లింగన్నపేటలో మంత్రి కేటీఆర్‌కు మద్దతుగా మంగళవారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ప్రభుత్వం అమలు చేసిన పథకాలు, కొత్త మ్యానిఫెస్టోపై కొండూరి ఇంటింటా ప్రచారంలో ప్రజలకు వివరించారు. గ్రామంలో 1415 మందికి ఆసరా పింఛన్లు, 17మందికి రైతుబీమా, 190 మందికి కల్యాణలక్ష్మి, 166 మంది కేసీఆర్ కిట్ తదితర పథకాలు పొందారన్నారు. నాడు మన ప్రాంతంలో ఉపాధి లేక యువత వలస పోయిన రోజులు ఉన్నాయని, నేడు స్వరాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సాగు నీటి వసతులు, పరిశ్రమల అభివృద్ధితో ఇతర రాష్ట్రాల కూలీలు ఉపాధి కొరకు తెలంగాణకు వస్తున్నారని కొండూరి వివరించారు. కరెంటు కష్టాలను దూరం చేసిన కేసీఆర్‌కు అండగా నిలుద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ వంగ కరుణ, జడ్పీటీసీ కొమిరిశెట్టి విజయ, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాపాగారి వెంకటస్వామిగౌడ్, ఎంపీటీసీ రేణుక, ఉపసర్పంచ్ దుబాసి రాజు, సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణరావు, నేతలు కొమిరిశెట్టి లక్ష్మణ్, వంగ సురేందర్‌రెడ్డి, లింగన్నగారి దయాకర్‌రావు, బిల్లా గోపాల్, దొంతినేని వెంకట్‌రావు, రాజు, పాపారావు, కమ్మరి రాజారాం, చారి, తలారి అంజయ్య, కిష్టయ్య, కృష్ణమూర్తి, గోపాల్‌రావు, చెవుల మల్లేశం, తదితరులు ఉన్నారు.

# మా సంపూర్ణ మద్దతు బీఆర్ఎస్‌కే

- ఎమ్మార్పీఎస్ టీఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి వేల్పుల భాస్కర్

సిరిసిల్ల టౌన్, నవంబర్ 14: ఎమ్మార్పీఎస్ టీఎస్ సంపూర్ణ మద్దతు బీఆర్ఎస్‌కే అని సిరిసిల్ల నియోజకవర్గ ఇన్‌చార్జి వేల్పుల భాస్కర్ అన్నారు. ఈమేరకు మంగళవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు జాతీయ అధ్యక్షుడు మేడి పాపన్న, రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ ఆదేశాల మేరకు సమావేశం ఏర్పాటుచేసినట్లు తెలిపారు. ఎస్సీల సంక్షేమంలో భాగంగా డప్పు, చెప్పు వృత్తిదారులకు పింఛన్లు, హైదరాబాద్‌లో ఎకరం స్థలం కేటాయించారని గుర్తు చేశారు. విద్యా, వైద్య రాజకీయ రంగాల్లో సమాన వాటా కల్పించాలని, మాదిగ ఉపకులాల హక్కులకు భంగం కలుగకుండా న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరగా మంత్రి హరీశ్‌రావు సానుకూలంగా స్పందించారన్నారు. ఎస్సీ వర్గీకరణ కోసం తెలంగాణ ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపిందన్నారు. కేవలం ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ప్రధాని నరేంద్రమోదీ ఎస్సీ వర్గీకరణ కోసం కమిషన్ వేస్తామని చెప్పి, మాదిగలను మరోసారి కాలయాపన చేసి మోసం చేస్తున్నారని వాపోయారు. ఓట్ల కోసం కొత్త డ్రామాకు మందకృష్ణ మాదిగ తెరలేపారన్నారు. ప్రజలు ఈ కుట్రలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. బీజేపీ నేతలను మాదిగ వాడల్లోకి రాకుండా అడ్డుకొని తిరుగుబాటు చేయాలని పిలుపునిచ్చారు. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఎస్సీ వర్గీకరణ చేస్తామని మాట ఇచ్చి మోసం చేసిన బీజేపీకి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు అనేక మంది మాదిగల ప్రాణాలను బలిగొన్నదన్నారు. కేసీఆర్ నాయకత్వంలో దళితుల సంక్షేమాన్ని కోరుతూ దళితబంధు పథకాన్ని అమలుచేస్తున్నారన్నారు. త్వరలోనే సిరిసిల్లలో మాదిగల మహాగర్జన సభను ఏర్పాటు చేస్తామన్నారు. మాదిగలు భారీ సంఖ్యలో తరలివచ్చి బీఆర్ఎస్‌కు మద్దతునివ్వాలని కోరారు. సమావేశంలో జిల్లా నాయకులు బెజ్జంకి సంజీవ్, వెంకటేశ్, ప్రభాకర్, సాగర్, మహేశ్, రామకృష్ణ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న వేల్పుల భాస్కర్

# ఎన్నికల ఫిర్యాదులపై వెంటనే స్పందించాలి

- ఎన్నికల సాధారణ పరిశీలకుడు డా.జగదీష్ సోన్‌కర్

కలెక్టరేట్, నవంబర్ 14: అసెంబ్లీ ఎన్నికలలో ప్రజల నుంచి కంట్రోల్ రూమ్‌కు వచ్చే ఎన్నికల ఫిర్యాదులు, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఉల్లంఘనలపై వెంటనే స్పందించాలని, ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా జరిగేలా చూడాలని ఎన్నికల సాధారణ పరిశీలకుడు డాక్టర్ జగదీష్ సోన్‌కర్, ఎన్నికల వ్యయ పరిశీలకుడు మణిగండసామి, ఎన్నికల పోలీసు పరిశీలకురాలు వినీత సాహు అన్నారు. మంగళవారం వారు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమీకృత కంట్రోల్ రూమ్ (ఫిర్యాదుల పర్యవేక్షణ కేంద్రం), ఎంసీఎంసీ, మీడియా సెంటర్‌ను కలెక్టర్ అనురాగ్ జయంతి, అదనపు కలెక్టర్ ఎన్.ఖీమ్యానాయక్‌తో కలిసి పరిశీలించారు. కంట్రోల్ రూమ్, సామాజిక మాధ్యమాల ద్వారా వచ్చే ఫిర్యాదులను సమీకృత ఎన్నికల జిల్లా కంట్రోల్ రూమ్ ద్వారా క్షేత్రస్థాయి సిబ్బందికి ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తూ పరిష్కరిస్తున్నామని కలెక్టర్ పరిశీలకులకు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యయ పర్యవేక్షణ కమిటీ నోడల్ అధికారి రామకృష్ణ, ప్రత్యేక అధికారి స్వప్న, డీపీఆర్వో మామిండ్ల దశరథం, జిల్లా లేబర్ అధికారి రఫీ, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ వినోద్, జౌళి శాఖ అధికారి సాగర్, లైజన్ అధికారి నర్సింహులు తదితరులు ఉన్నారు.

# రాజకీయ లబ్ధికోసమే సెస్‌పై ఆరోపణలు

- సంస్థలో ఎటువంటి అవినీతికి తావులేదు
- అగ్నిప్రమాద ఘటనపై విచారణ జరుగుతుంది
- బాధ్యులు ఎవరైనా ఉపేక్షించబోం
- సెస్ చైర్మన్ చిక్కాల రామారావు



మాట్లాడుతున్న సెస్ చైర్మన్ చిక్కాల రామారావు

సిరిసిల్ల టౌన్, నవంబర్ 14: కాంగ్రెస్ నేత కేకే మహేందర్‌రెడ్డి కేవలం తన ఎన్నికల లబ్ధికోసమే పారదర్శక పాలన అందిస్తున్న సెస్ సంస్థపై నిరాధారమైన అరోపణలు చేస్తున్నారని సెస్ చైర్మన్ చిక్కాల రామారావు అన్నారు. ఈమేరకు మంగళవారం జిల్లా కేంద్రంలోని సెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దీపావళి పండుగ రోజున సెస్ కార్యాలయంలో జరిగిన అగ్నిప్రమాద ఘటన బాధాకరమన్నారు. ఈ ప్రమాదంపై ఎండీ స్థానిక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారన్నారు. పోలీసుల విచారణ ప్రాథమిక దశలో ఉందని, వారి నివేదిక ఆధారంగా బాధ్యులపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఎంతటివారినైనా ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. పది నెలల కాలంగా పాలకవర్గం ఆధ్వర్యంలో వినియోగదారులకు పారదర్శకరమైన సేవలు అందిస్తున్నామన్నారు. సెస్‌లో జరిగిన అగ్నిప్రమాద ఘటనను కేకే మహేందర్‌రెడ్డి తన స్వార్థ రాజకీయ ప్రయోజనం కోసం వినియోగించుకోవడం సరికాదన్నారు. ప్రమాదమా..? కుట్రపూరితమా..? అంటూ తప్పుడు ఆరోపణలతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నాడన్నారు. 53 ఏండ్ల సెస్ సంస్థ చరిత్రలో పాలకవర్గాలు అన్ని సంస్థ అభ్యున్నతి కోసం పనిచేసినవేనన్నారు. రైతులు, వినియోగదారుల కోసం సెస్ సంస్థ నిర్వహణ జరుగుతుందన్నారు. ₹40కోట్ల అవినీతి జరిగిందని చెబుతున్న మహేందర్‌రెడ్డి దమ్ముంటే ఆరోపణలు రుజువు చేయాలని సవాల్ విసిరారు. పాలకవర్గం, చైర్మన్ ప్రజలందరి ఆశీర్వాదంతో తాను సెస్ డైరెక్టర్‌గా ఎన్నికైనట్లు గుర్తుంచుకోవాలన్నారు. సెస్‌లో నయాపైసా అవినీతికి చోటు లేదన్నారు. ఉద్యోగుల బదిలీలు సంస్థ కార్యాలయం పరిధిలో జరుగుతాయని అవగాహన లేకుండా పసలేని ఆరోపణలు చేస్తున్నాడన్నారు. తానెక్కడైనా ఒక్క గుంట స్థలం కబ్జా చేసినట్లు కానీ, ఒక్క పైసా అవినీతికి పాల్పడినట్లు గానీ రుజువు చేస్తే తన పదవికి తక్షణమే రాజీనామా చేస్తానని ప్రకటించారు. న్యాయవాదిగా పనిచేస్తున్న మహేందర్‌రెడ్డి కనీస అవగాహన లేకుండా విమర్శలు చేయడం ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. సిరిసిల్లలో కేటీఆర్ కనుసన్నల్లో ఇసుక, సాండ్, ల్యాండ్, చేనేత మాఫియా నడుస్తుందని వ్యాఖ్యానించడం విడ్డూరంగా ఉందన్నారు. సిరిసిల్లలో మాఫియా నడుస్తుందంటే స్థానిక ప్రజలు ఎవరూ ఒప్పుకోబోరన్నారు. మంత్రి కేటీఆర్ పాలనలో సిరిసిల్ల నియోజకవర్గం రాష్ట్రంలోనే అభివృద్ధిలో అగ్రగామిగా నిలిచిందన్నారు. 2009 నుంచి ఇప్పటి వరకు సిరిసిల్లలో జరిగిన అభివృద్ధి ఏంటో ప్రజలే చెబుతారన్నారు. మహేందర్‌రెడ్డి చేసిన ఆరోపణలపై ఏ చర్యకైనా తాను సిద్ధమన్నారు. మరోసారి ఈ విషయాన్ని రాజకీయం చేయొద్దని హితవు పలికారు. సమావేశంలో సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, ఎండీ సూర్యచందర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన ఓటరు సమాచార స్లిప్‌ల పంపిణీ

- ప్రతి ఇంటికీ ఓటరు స్లిప్‌లు
- బీఎల్‌వోల ద్వారా పంపిణీ
- పర్యవేక్షిస్తున్న కలెక్టర్

కలెక్టరేట్, నవంబర్ 14: జిల్లాలో ఓటరు సమాచార స్లిప్‌ల పంపిణీ ప్రక్రియ ప్రారంభమైందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అనురాగ్ జయంతి తెలిపారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈనెల 30 వరకు ఎన్నికల జరుగనున్నందున ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు ప్రతిఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకునేందుకు వీలుగా జిల్లాలో ఈనెల 13 నుంచి ఓటరు సమాచార స్లిప్పులను బూత్ లెవల్ అధికారుల ద్వారా పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఓటరు సమాచార స్లిప్పులను కేంద్ర ఎన్నికల సంఘం నిర్దేశించిన గడువులోగా పంపిణీ ప్రక్రియ పూర్తి చేసేందుకు వీలుగా పర్యవేక్షిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. బూత్ పరిధిలో బీఎల్‌వో ఓటరు స్లిప్‌ను నమోదిత ఓటరుకు లేదా కుటుంబంలోని వయోజన సభ్యుడికి అందజేస్తున్నారు. బీఎల్‌వో ఓటరు స్లిప్‌ను స్వీకరించినందుకు రసీదుగా, రిజిస్టర్‌లో ఓటరు స్లిప్ పంపిణీ చేయబడిన వ్యక్తి సంతకం లేదా బొటనవేలు ముద్రను తీసుకుంటున్నామని తెలిపారు. ఓటరు స్లిప్‌తో పాటు సీ-విజిల్ పాంప్లెట్‌ను ఓటరుకు అందజేస్తామని, ప్రతి కుటుంబానికి ఓటరు గైడ్‌ను కూడా అందజేస్తున్నామని తెలిపారు. సెక్టార్ పరిధిలో ఓటరు స్లిప్‌లు ప్రతి ఓటరుకు అందేలా సెక్టార్ అధికారులు పర్యవేక్షిస్తారని వెల్లడించారు.

# సెక్టార్ అధికారులు, ఏఈవోలకు శిక్షణ

- అధికారులకు పలు సూచనలు చేసిన కలెక్టర్ అనురాగ్ జయంతి

కలెక్టరేట్, నవంబర్ 14: ఎన్నికల సంఘం నిబంధన ప్రకారం ఈవీఎంల కమిషనింగ్ చేయాల్సి ఉంటుందని, అధికారులు కమిషనింగ్ ప్రక్రియపై పూర్తి అవగాహన పెంపొందించుకోవాలని కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులకు సూచించారు. మంగళవారం సిరిసిల్లలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, వేములవాడలోని జడ్పీహెచ్ఎస్ స్కూల్‌లో సెక్టార్ అధికారులకు, ఏఈవోలకు ఈవీఎంల కమిషనింగ్ ప్రక్రియపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. శిక్షణలో కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడారు. ఎన్నికల బరిలో ఉండే అభ్యర్థులు ఖరారు అయ్యాక కమిషనింగ్ ఉంటుందన్నారు. ఈవీఎంల కమిషనింగ్ ప్రక్రియ జరిగేటప్పుడు పోటీలో ఉండే అభ్యర్థులు కూడా వస్తారని చెప్పారు. పోలింగ్ డే కోసం ఈవీఎంలను సిద్ధం చేయాల్సి ఉంటుందన్నారు. ఈవీఎంల కమిషనింగ్ ప్రక్రియపై అధికారులు పూర్తి అవగాహనను పెంపొందించుకోవాలని సూచించారు. ఏమైనా సందేహాలు ఉంటే శిక్షణ కార్యక్రమంలో నివృత్తి చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారులు ఆనంద్‌కుమార్, మధుసూదన్, సీపీవో పిబి.శ్రీనివాసచారి, జిల్లా పంచాయతీ అధికారి రవీందర్ పాల్గొన్నారు.



శిక్షణ కార్యక్రమంలో సూచనలు చేస్తున్న కలెక్టర్ అనురాగ్ జయంతి

## ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియపరచటం ఏమనగా నా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, వేములవాడ శాఖ గారు. శ్రీ అక్కపల్లి అజయ్ కుమార్, S/o లింగం, R/o. H.No. 4-11, పొన్నలపల్లె, దమ్మన్నపేట గ్రామం, గంభీరావుపేట మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా గారికి వ్యాపార నిమిత్తం ఋణ సదుపాయం కల్పించుచున్నారు. ఇట్టి విషయములో తన యొక్క స్వంత ఆస్తి అయిన ఖాళీస్థలం, దీని యొక్క విస్తీరం 655.82 చ.గజాలు, దీని యొక్క సర్వే నంబర్. 129/15/2/1/1 & 129/15/2/1/1/1, పెద్దూర్, సిరిసిల్ల జిల్లాలో గల దానిని నా క్లయింట్‌కు పై ఋణ విషయములో తనఖాగా పెట్టి పై ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు అప్పగించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపనలు కానీ వ్యాజములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన 7 దినముల లోగా తగు దస్తావేజులతో నా కార్యాలయమునకు వచ్చి సంప్రదించగలరు. లేనిచో ఎవరికి అభ్యంతరాలు లేవని ధృవీకరించబడును.

తేది: 14-11-2023 స్థలము: సిరిసిల్ల.
ఇట్లు: Sd/- సి.హెచ్. మహేశ్ గౌడ్
న్యాయవాది బి.ఎస్సి., ఎల్.ఎల్.బి.,
సిద్దర్థనగర్, సిరిసిల్ల, జి|| రాజన్న సిరిసిల్ల.

## ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియపరచటం ఏమనగా నా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, వేములవాడ శాఖ గారు. శ్రీ బానోత్ గణేష్, S/o పురుశురాం, R/o. రాయిదుగుట్ట, మనల గ్రామం, రుద్రంగి మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా గారికి వ్యాపార నిమిత్తం ఋణ సదుపాయం కల్పించుచున్నారు. ఇట్టి విషయములో తన యొక్క స్వంత ఆస్తి అయిన RCC బిల్డింగ్ H.No. 8-81 మరియు దీని యొక్క ఖాళీస్థలం విస్తీరం 329.36 చ.గజాలు, గాయిదుగుట్ట, మనల గ్రామం, రుద్రంగి మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లాలో గల దానిని నా క్లయింట్‌కు పై ఋణ విషయములో తనఖాగా పెట్టి పై ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు అప్పగించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపనలు కానీ వ్యాజములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన 7 దినముల లోగా తగు దస్తావేజులతో నా కార్యాలయమునకు వచ్చి సంప్రదించగలరు. లేనిచో ఎవరికి అభ్యంతరాలు లేవని ధృవీకరించబడును.

తేది: 14-11-2023 స్థలము: సిరిసిల్ల.
ఇట్లు: Sd/- సి.హెచ్. మహేశ్ గౌడ్
న్యాయవాది బి.ఎస్సి., ఎల్.ఎల్.బి.,
సిద్దర్థనగర్, సిరిసిల్ల, జి|| రాజన్న సిరిసిల్ల.

## ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియపరచటం ఏమనగా నా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, వేములవాడ శాఖ గారు. శ్రీ జనగామ లక్ష్మి, W/o అంజయ్య, R/o. బద్ది పోచమ్మ వీధి, వేములవాడ పట్టణం, రాజన్న సిరిసిల్ల జిల్లా గారికి వ్యాపార నిమిత్తం ఋణ సదుపాయం కల్పించుచున్నారు. ఇట్టి విషయములో తన యొక్క స్వంత ఆస్తి అయిన ఖాళీస్థలం, దీని యొక్క విస్తీర్ణం: 200.00 చ.గజాలు, దీని యొక్క సర్వే నెంబరు. 545/2, మర్రిపల్లి గ్రామం, వేములవాడ మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లాలో గల దానిని నా క్లయింట్‌కు పై ఋణ విషయములో తనఖాగా పెట్టి పై ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు అప్పగించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపనలు కానీ వ్యాజములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన 7 దినముల లోగా తగు దస్తావేజులతో నా కార్యాలయమునకు వచ్చి సంప్రదించగలరు. లేనిచో ఎవరికి అభ్యంతరాలు లేవని ధృవీకరించబడును.

తేది: 14-11-2023 స్థలము: సిరిసిల్ల.
ఇట్లు: Sd/- సి.హెచ్. మహేశ్ గౌడ్
న్యాయవాది బి.ఎస్సి., ఎల్.ఎల్.బి.,
సిద్దర్థనగర్, సిరిసిల్ల, జి|| రాజన్న సిరిసిల్ల.

## ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియపరచటం ఏమనగా నా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, వేములవాడ శాఖ గారు. శ్రీ ఏరుకల రాధా, W/o కిషన్, R/o. H.No. 4-18, నిలోజిపల్లి గ్రామం, బోయినపల్లి మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా గారికి వ్యాపార నిమిత్తం ఋణ సదుపాయం కల్పించుచున్నారు. ఇట్టి విషయములో తన యొక్క స్వంత ఆస్తి అయిన RCC బిల్డింగ్ H.No. 8-22 మరియు దీని యొక్క ప్లాట్ నెంబర్ 722, దీని యొక్క విస్తీర్ణము 242 చ.గజాలు, దీని యొక్క సర్వేనెంబరు 395, నిలోజిపల్లి, R&R కాలనీ, వెంకట్రావుపల్లి, నర్సింగాపూర్ రెవెన్యూ గ్రామం, బోయినపల్లి మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లాలో గల దానిని నా క్లయింట్‌కు పై ఋణ విషయములో తనఖాగా పెట్టి పై ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు అప్పగించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపనలు కానీ వ్యాజములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన 7 దినముల లోగా తగు దస్తావేజులతో నా కార్యాలయమునకు వచ్చి సంప్రదించగలరు. లేనిచో ఎవరికి అభ్యంతరాలు లేవని ధృవీకరించబడును.

తేది: 14-11-2023 స్థలము: సిరిసిల్ల.
ఇట్లు: Sd/- సి.హెచ్. మహేశ్ గౌడ్
న్యాయవాది బి.ఎస్సి., ఎల్.ఎల్.బి.,
సిద్దర్థనగర్, సిరిసిల్ల, జి|| రాజన్న సిరిసిల్ల.